ప్రజాశక్తి

సోమవారం 21 జూలై 2025 | 5 | కర్నూలు

నిరంతర పర్యవేక్షణలో బీసీ హాస్టళ్లు

- ఎఫ్ఆర్ఎస్ విధానంలో హాజరు
- క్రమం తప్పకుండా హాస్టళ్ల తనిఖీ
- ఆగస్టు నుంచి ప్రత్యేక ట్యూటర్లు
- ప్రజాశక్తితో డిబిసిడబ్ల్యుఒ కె.ప్రసూన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

'జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాల్లో నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులకు చక్కటి విద్య, వైద్య సదుపాయాలు, మెనూప్రకారం పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. విద్యను మెరుగుపరిచేందుకు ఆగస్టులో 9,10 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక ట్యూటర్లను ఏర్పాటు చేస్తాం. నిరంతరం విద్యార్థుల బాగోగులు చూసుకోవడానికి వసతిగృహ అధికారులు అక్కడే నివాసం ఉండేలా ఆదేశించాం.' అని ఆశాఖ డిబిసిడబ్ల్యుఒ కె.ప్రసూన తెలిపారు. ప్రజాశక్తితో ముఖాముఖిలో ఆమె పలు అంశాలను వివరించారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలున్నాయి?.

ప్రసూన: జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో వసతిగృహాలను తెరిచాం. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని ప్రతిరోజు వడ్డిస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ఆధారంగా మూడు పూటలా రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నాం.

జిల్లాలో ఎన్ని వసతి గహాలు మీ పరిధిలో నిర్వహిస్తున్నారు? ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?

ప్రసూన: జిల్లాలో మొత్తం 47 వసతి గృహాలను నిర్వహిస్తున్నాం. ఇందులో పోస్టుమెట్రిక్ వసతి గృహాలు16 కాగా ఇందులో బాలురు 8 ,బాలికలు 8 వసతి గృహాలు ఉన్నాయి, ప్రీ మెట్రిక్ వసతి గృహాలు 31 కాగా, బాలురు 23, బాలికలు 8 వసతి గృహాలు ఉన్నాయి. ప్రస్తుతం పోస్టుమెట్రిక్ లో మొత్తం 2140 మంది విద్యార్థులు, ప్రీ మెట్రిక్ లో 5582 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంకా సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అడ్మిషన్లు 6 నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతున్నాయి. ఆగస్టు 15 అందుకు చివరి గడువుగా నిర్ణయించాం.

విద్యార్థుల హాజరు విషయంలో ఇలాంటి చర్యలు చేపట్టారు?

ప్రసూన: విద్యార్థుల హాజరు విషయంలో పారదర్శకతను మరింత పటిష్టంగా పాటించే దిశగా ప్రభుత్వం హాజరు విధానంలో గట్టి చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఎఫ్ఆర్ఎస్ విధానంలో హాజరును ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ప్రతి విద్యార్థి హాజరు కచ్చితత్వాన్ని నిర్ణయిస్తుంది. ఇదే విధానంలోనే వసతిగృహ అధికారులు సిబ్బంది కూడా హాజరును వేయాల్సి ఉంటుంది. తద్వారా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఉంటుంది.

మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా?

ప్రసూన: ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విద్యార్థులకు మెనూ అమలు చేస్తున్నాం. అందులో భాగంగా ప్రీ మెట్రిక్ సంబంధించి ఒక విద్యార్థికి నెలకు రూ.1400, పోస్ట్ మెట్రిక్ సంబంధించి ఒక విద్యార్థికి నెలకు రూ.1600 చొప్పున డైట్‌చార్జెస్ కింద ప్రభుత్వం కేటాయిస్తోంది. అందులోనే విద్యార్థులకు మెనూను అందిస్తున్నాం.

ఎన్ని వసతి గృహాల్లో సొంతభవనాలు కలిగి ఉన్నాయి? లేనివి ఎన్ని?

ప్రసూన: జిల్లాలో ప్రభుత్వ సొంత భవనాలు కలిగిన వసతి గృహాలు 26కాగా మిగిలిన 21 వసతి గృహాలు ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ భవనాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వస్తువులను సౌకర్యాలను కల్పిస్తున్నాం. ప్రైవేట్ భవనాల్లో సాధ్యమైనంత వరకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

వసతి గహాల్లో విద్యార్థుల విద్య బోధన కోసం ట్యూటర్లను ఏర్పాటు చేశారా?

ప్రసూన: 9,10వ తరగతి విద్యార్థులకు ట్యూషన్ బోధించడానికి ఆగస్టులో ట్యూటర్లను నియమించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

ప్రసూన: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి క్రమం తప్పకుండా ప్రతి రెండవ శనివారం హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నాం. ఆరోగ్య సంబంధ సమస్యలు ఏవైనా ఉంటే ఎప్పటికప్పుడు వారికి తగిన చికిత్స వైద్యం అందిస్తున్నాం. విద్యార్థులు రోగాల బారిన పడకుండా పరిశుభ్రంగా ఉండేలా విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం.

పర్యవేక్షణ ఎలా కొనసాగుతోంది ?

ప్రసూన: జిల్లాలో వసతి గృహ పర్యవేక్షణలో భాగంగా వసతి గృహ అధికారులు పనిచేసే చోటనే నివాసం ఉండాలని ఆదేశించాం. ప్రతి ఎబిసిడబ్ల్యుఒ నెలకు రెండు సార్లు తమ పరిధిలోకి వస్తే గృహాలను తనిఖీ చేయాలని ఆదేశించాం. నేనుకూడా ప్రత్యక్షంగా వస్తే గృహాలను పరిశీలిస్తున్నాను. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

ముఖా ముఖి

ఆరడుగుల జాగకూ అవస్థలే..!

అడవిని తలపిస్తున్న దళితవాడ స్మశాన వాటిక

మౌలిక వసతుల రూ.70 లక్షలు ఎక్కడ...?

బతికున్నంత కాలం కుల వివక్షను ఎదుర్కొని.. చనిపోయిన తరువాత కూడా ఆరడుగుల జాగకు కర్నూలు నగరంలో కష్టంగా మారింది. ఉన్న కొద్దిపాటి స్థలంలో కనీస సౌకర్యాలు లేవు. బుధవారపేట హిందూ స్మశాన వాటికలో మాల, మాదిగలు ఉమ్మడిగా కలిసి గుంతలు తీసి పూడ్చి, కట్టెలను పేర్చి కాల్చేస్తున్నారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. నగరం చుట్టుపక్కల ఉన్న వాడల నుండి వివిధ రకాల

కాటి కాపర్ల బతుకులు కడు దుర్భరం

కులాలకు సంబంధించిన వ్యక్తులను కూడా బుధవారపేట స్మశాన వాటికలో పూడ్చుతున్నారు. స్థలం సరిపోక శవాలను పూడ్చిన మూడు నాలుగు రోజుల లోపల తీసి పక్కన పడేసి అదే స్థలంలో మరోకటి అక్కడే పూడ్చాల్సిన పరిస్థితి నెలకొంది. స్మశానంలో కాటికాపర్లు ఉండేందుకు షెడ్డులేదు. బయట కొళాయిలు మోటర్ ఉన్నప్పటికీ సరిగా పనిచేయడం లేదు.

అంత్యక్రియలకు గంతలు తీస్తున్న కాటి కాపరులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దళిత హిందూ స్మశాన వాటికకు కూతవేటు దూరంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ఉండడం, పక్కనే ఆనుకుని ఉన్న కెసి కెనాల్, తుంగభద్ర, హంద్రీనది, రోడ్డు, రైల్వే మార్గాల గుండా ఎవరు చని పోయినా వారి శరీర భాగాలు నుజ్జు నుజ్జు అయినా పట్టుకోవడానికి వీలుకాకపోయినా పురుగులు పట్టి కంపు కొట్టినా, నీళ్లలో పడి ఉబ్బిన, కుళ్ళిన, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంతో భయంకరమైన వ్యాధులు సోకి చనిపోయినా, అనాధశవాలను, ఎలాంటి రక్షణ పరికరాలు లేకున్నా చేతులతో ముట్టుకుని పూడుస్తున్నారు.

స్మశానం చాలా వరకు ఆక్రమణకు గురైంది. స్మశాల స్థలాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయి. స్మశానం మొత్తం పెద్ద పెద్ద, గుంపులు గుంపు ముళ్ల పోదలతో నిండిపోయింది. ఎక్కడ చూసినా పాములు, విషపురుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. నడిచేందుకు దారి కూడా సరిగా లేదు. స్మశానంలో ఎక్కడా కూడా లైట్లు లేవు.వీకర్ సెక్షన్ కాలనీకి ఇప్పటికే స్మశాన వాటిక లేదు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో స్మశాన వాటికలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి స్మశాన వాటికలు లేని గ్రామాలను గుర్తించి ప్రభుత్వం స్మశాన వాటిక లకు స్థలాలు కేటాయించాలి.

మౌలిక సదుపాయాల నిధులెక్కడ..?

గత సంవత్సరం రాష్ట్ర మంత్రి టిజి.భరత్, ఎంపి.బస్తిపాటి నాగరాజు,కర్నూలు నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారపేట హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.70 లక్షల మంజూరు చేశారు. నెలలు కడుస్తున్నా కేవలం శంకుస్థాపన చేసిన శిలాఫలకానికే పరిమితమైంది. రూ.70 లక్షలు ఎక్కడ, దేనికి ఖర్చు చేశారో, కర్నూలు నగరపాలక కమిషనర్ దళితవాడ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాటికాపరులకు కష్టాలు వర్ణనాతీతం

జిల్లా వ్యాప్తంగా కాటికాపర్లు 2500 మంది ఉన్నారు. కర్నూలు నగరంలో దళితవాడల జనాభా 30 వేల దాకా ఉంది. సమాధులను నిర్మాణం చేసే కార్మికులుగా తరతరాలుగా తాతలు, ముత్తాతల కాలం నుంచి ఇదే వత్తిని జీవనాధారంగా ఉన్నారు. పూడ్చే సందర్భంగా వాటి నుండి వెదజల్లే దుర్గంధం విషవాయువులను, పీల్చుకొని, కరోన కంటే భయంకరమైన, వైరస్‌లు క్రిములు స్మశానంలో పనిచేస్తున్న కాటికాపరుల శరీరాలకంటుకొని నయం కానీ అంతుచిక్కని వ్యాధులు సోకి చనిపోతున్నారు. ఎవరో ఎక్కడో చస్తేగాని వారి కడుపు నిండే పరిస్థితి లేదు. మరొక పక్క కష్టపడి స్మశానలో పనిచేస్తున్నది కాటి కాపరులైతే, స్మశానాల టెండర్ పేరుతో అక్రమంగా వారి శ్రమను నిలువునా దోపిడీ చేసి దోచుకుంటున్నారు. జీవో 1235 ప్రకారం దళిత పేటలకు రెండు ఎకరాల స్మశాన స్థలం కేటాయించాలి. ప్రహరీ గోడలు నిర్మించాలి. బోరు షెడ్లు నిర్మించాలి.

పెద్దల నుండి ఈ పని చేస్తున్నాం

పెద్దల నుండే ఈ పని చేస్తున్నాం మాకు మాన్యాలు లేవు. రోజుకు రూ.500 కూలీ ఇస్తారు. నేను ఏడవ తరగతి వరకు చదువుకున్న. మాకు ప్రభుత్వం ఎలాంటి రక్షణ పరికరాలు ఇవ్వడం లేదు. మేమే సొంతంగా గడ్డపార, సలిక, గంపలు కొనాలి. వైరస్ సోకి జబ్బు పడినా ప్రభుత్వ వైద్యశాలలో చూపించుకోవాల్సిందే తప్ప మమ్మల్ని ఎవరు ఆదుకోరు.

- ఎర్ర నాగులగోపీనాథ్, కృష్ణానగర్ హిందూ స్మశాన వాటిక కాటికాపరి.

చస్తే పని.. లేకుంటే లేదు

ఎవరైనా చనిపోతేనే పని ఉంటుంది. స్మశానంలో గుంతలు తీసే పని చేస్తామని ఇతర పనులకు పిలువరు. నేను పదవ తరగతి చదువుతూ మధ్యలో మానేశా.17 సంవత్సరాల నుండి ఈ పని చేస్తున్నా శవాన్ని పూడ్చినా, కాల్చినా ఆరోజు రూ.350 కూలీ ఇచ్చి భోజనానికి రూ.150 ఇస్తారు. హంద్రీనీవా ఒడ్డున కొట్టం వేసుకొని జీవిస్తున్నాం. హంద్రీనదికి ఇరువైపులా బండ్ ఏర్పాటు చేస్తామంటున్నారు. అప్పుడు మాకొట్టం కూడా పోతుంది. మాకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి. 50 యేళ్లకే పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి.

- సంధ్య పోగు రాజేష్, బుధవార్‌పేట, జొహరాపురం స్మశానం కాటికాపరి.

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

కాటికాపర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలి. రాష్ట్ర వ్యాప్తంగా స్మశానాల సర్వేలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా కర్నూలు నగరం పరిధిలోని బుధవారపేట హిందూ స్మశాన వాటికను ఓల్డ్ సిటీ కెవిపిఎస్ అధ్యక్షులు రెడ్డిపోగు రమణ, స్థానిక కెవిపిఎస్ నాయకులు కలిసి సమాధులు నిర్మాణం చేసే కాటికాపర్లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం. రూ.8000 పెన్షన్, ఆరోగ్య భీమా, పిల్లలకు ఉచిత విద్య, రెండు ఎకరాల సాగుభూమి, గ్రామంలో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి.

- ఎస్‌జికెఎస్ రాష్ట్ర నాయకులు ఎన్‌జి.కృష్ణ.

ఉపాధ్యాయులకు పి 4 రిజిస్ట్రేషన్ ఎత్తివేయాలి

- బదిలీ, ప్రమోషన్ ఉపాధ్యాయులకు జీతాలివ్వాలి
- 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలి
- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు
- యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయులకు పి4 రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కేవలం బోధన సంబంధించిన పనులను అప్పగించాలని, బోధ నేతర పనులను అప్పగించరాదన్నారు. ఇటీవల కాలంలో బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదన్నారు. వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వారికి జీతాలు చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు , రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు. నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. ఉపాధ్యాయులకు ఇటీవల కాలంలో యోగా , మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పేరుతో విద్యార్థులకు బోధించకుండా వీటిపైనే దృష్టి సారించాల్సి వచ్చిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కూడా అనేక యాప్‌లలో పలు రకాల ఫోటోలను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉపాధ్యాయులకు కేవలం బోధనకు సంబంధించిన పనులను మాత్రమే అప్పగించాలన్నారు. అవసరమైతే ఉపాధ్యాయులకు సెల్‌ఫోన్లను నిషేధించి ప్రభుత్వమే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ డివైస్ యంత్రాలను అందజేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నుండి ఇప్పటివరకు దాదాపుగా నాలుగు డిఎలు పెండింగులో ఉన్నాయన్నారు. 12వ పిఆర్‌సి కమిషన్‌ను ప్రభుత్వం వచ్చి ఏడాది అయినా నియమించలేదన్నారు. 11వ పిఆర్‌సి కమిషన్ అరియర్స్ కూడా చెల్లించలేదన్నారు. త్వరగా వీటన్నిటిని విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు జూన్ నెల జీతం ఇప్పటివరకు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కర్మయోగి యాప్‌లో ఉపాధ్యాయులు శిక్షణ పొందాల్సి ఉంటుందన్నారు. అందులో వివరాలను నమోదు చేసేందుకు సమయం ఎక్కువ అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు బోధించలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, సుధాకర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, కర్నూలు జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహోషువా, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల

ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడితే ఖబడ్దార్

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

పేదల ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడితే ఖబడ్దార్ అంటూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం న్యూసిటీ, ఓల్డ్‌సిటీ కమిటీల ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహులు అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని కార్మిక కర్షక భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజలు డిపాజిట్లు కట్టి మీటర్లు వేయించుకొని కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారని, ఇప్పుడు ఉండే కరెంటు మీటర్లు తొలగించి స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లు ప్రజల ఇళ్లకు బిగించడం కోసం వైసిపి హయాంలో రూ. 1750 కోట్లు చేతులు మారాయని చెప్పారు. అటువంటి ఒప్పందాన్ని రద్దు చేయకుండా కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకుని రావడం ఇంతకన్నా దుర్మార్గం ఇంకొకటి ఉండదని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్మార్ట్ మీటర్లను ప్రజలు వద్దన్నా తీసుకువచ్చిందని, మూడు నెలల్లో ప్రజా తిరుగుబాటును చవిచూడక తప్పలేదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడుకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లతో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోతారని, ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజేయడం కోసమే ఈకుయుక్తులు చేస్తుందని విమర్శించారు. దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. పది రోజులుగా కర్నూల్ నగరంలో స్మార్ట్ మీటర్లు మాకు వద్దంటూ సిపిఎం కార్యకర్తలు వీధి వీధినా తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించండి అని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల పైన మోయలేని భారం మోపిందని చెప్పారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు నాయుడు 9 నెలలకే రూ. 15 వేల 485 కోట్లు పెంచడం విడ్డూరంగా ఉందని వాపోయారు. ఆగస్టు 5న విద్యుత్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం గుర్తు చేస్తూ ఆ లోగా స్మార్ట్ మీటర్లపై వెనక్కి తగ్గకపోతే ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమంలో కలిసి వచ్చే లౌకిక పార్టీలను, శక్తులను కలుపుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శిలు ఎం. రాజశేఖర్, టి. రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి. షరీఫ్, సాయిబాబా, రామకృష్ణ, ప్రభాకర్, సుధాకరప్ప, నగర కమిటీ సభ్యులు కాజా బాషా, మహబూబ్ బాషా, యేసు పాల్గొన్నారు.

అదుపు తప్పి కాల్వలో పడిన కారు

- ఇద్దరు మృతి, నలుగురు క్షేమం - తిరుగు ప్రయాణంలో తుంగ దిగువ కాల్వలో ప్రమాదం

ప్రజాశక్తి- కౌతాళం

కర్నూలు జిల్లా మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో.. తుంగభద్ర దిగువ కాలువ 261 కిలోమీటర్ వద్ద కారు అదుపుతప్పి కాల్వలో పడడంతో ఇద్దరు గల్లంతయి మతిచెందగా, మరో నలుగురు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన ఆదివారం చోటుచేస్తుంది. ఈ విషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.... కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ పట్టణం ఎకాస్ ఆపిల్ వాచ్ కంపెనీలో పనిచేస్తున్న యువకులు మంజునాథ, అభిషేక్, అప్పయ్య, హైదర్, మణికంఠ, సునీల్ కలసి హుబ్లీ నుండి శనివారం రాత్రి 10 గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు మంత్రాలయం చేరుకున్నారు. దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణం చేస్తున్నప్పుడు కౌతాళం పరిధిలోని లక్ష్మమ్మ గుడి సమీపంలో తుంగభద్ర దిగువ కాలువ(261 కిలోమీటర్) వద్ద కుక్క అడ్డు రావడంతో కారు అదుపుతప్పి కాలువలో పడింది. కాలువ సమీపంలో

కారును బయటకు లాగుతున్న దృశ్యం

పనిచేస్తున్న కూలీలు కాలువలో మునిగితేలుతున్న దృశ్యాన్ని గమనించి వెంటనే వారిని రక్షించడానికి ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఇందులో మునిగి తేలుతున్న మంజునాథ, అభిషేక్, అప్పయ్య, హైదర్‌ల ప్రాణాలు కాపాడారు. మణికంఠ, సునీల్ నీటి ప్రవాహానికి గల్లంతు అయ్యారు. ఈ సంఘటన తెలుసుకున్న సిఐ అశోక్ కుమార్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గల్లంతు అయినా వారిని వెతకడం ప్రారంభించారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది, స్థానిక పోలీసులు చేసిన ప్రయత్నాల్లో సునీల్ మృతదేహం లభ్యమైంది. మణికంఠ మతదేహం కోసం మంత్రాలయం నుండి గజ ఈతగాళ్లను పిలిపించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తుంగభద్ర దిగువ కాలువ డి ఈ మొహమ్మద్ షఫీ ఉల్లా,ఏ ఈ ఈశ్వర్ తమ సిబ్బందితో అక్కడున్న అధికారులకు సహాయక చర్యలు చేపట్టారు. సునీల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని వారి తల్లిదండ్రులకు సమాచారాన్ని పోలీసులు చేరవేశారు. ఈ సంఘటన తెలుసుకున్న వివిధ గ్రామ ప్రజలు భారీ ఎత్తున అక్కడికి వచ్చారు.

నలుగురిని రక్షించిన గొట్టయ్య: ఆరుగురు అదుపుతప్పి తుంగభద్ర దిగువ కాలువలో పడిన దృశ్యాన్ని చూసిన(కాలువ సమీపంలో పనిచేస్తున్న) గొట్టయ్య వెంటనే అప్రమత్తమైనట్లు ప్రజాశక్తికి తెలిపారు. తన సహచరులతో వెంటనే రంగంలో దిగి మంజునాథ అభిషేక్ అప్పయ్య, హైదర్లను కాపాడినట్లు తెలిపారు. అప్పటికే అలసి పోవడంతో మరో ఇద్దరిని కాపాడలేకపోయానని బాధను వ్యక్తం చేశారు. ఇంకా కొంతమంది వచ్చి ఉంటే వారిని కూడా కాపాడే వారని తెలిపారు.

జొహరాపురం-వెంకాయపల్లె రోడ్డు నిర్మించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

జొహరాపురం నుండి వెంకాయపల్లె వరకు రోడ్డు, ఇరువైపుల కాల్వలు నిర్మించాలని కోరుతూ సిపిఎం ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు రమణ అధ్యక్షతన జోహరాపురం పాత కంపోస్టు యార్డ్ సర్కిల్లో ఆదివారం సంతకాల సేరణ చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం ఓల్డ్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు విజయ రామాంజనేయులు, నగర కమిటీ సభ్యులు మహమూద్, రంగస్వామి, శాఖ కార్యదర్శి నాగరాజు పాల్గొని మాట్లాడారు. జోహారాపురం-వెంకాయపల్లె వరకు వేసిన రోడ్డును 20ఏళ్ల కిందట నిర్మించారని తెలిపారు. రోడ్డు గుంతలుగా ఏర్పడి వాహనాలు, బాటసారులు నడవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రోడ్డు వేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపడం లేదన్నారు. నగర కార్పొరేషన్‌లో మొదటి సభ్యుడైన మేయర్ వార్డు కావడంతో ఆయన దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, బాటసారులు ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతలు విరిగి హాస్పిటల్లపాలై ఆర్థికంగా నష్టపోయారని, వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రోడ్డు మార్గంలో కె.సి. కెనాల్ కింది భాగంలో పెద్ద స్వరంగ కాల్వ రక్షణ గోడ లేక పోవడంతో వాహనదారులు, ప్రయాణికులు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వకాలం నుండి ఎక్కువ ప్రాధాన్యత కలిగిన రోడ్డును ఇప్పుడు మున్సిపల్ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ కాలం వెళ్లదీయడం సిగ్గు చేటన్నారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరు మీద బటన్ నొక్కుతున్నామని, అదే అభివృద్ధి అని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేశారన్నారు. అందుకే వైసిపి ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని విమర్శించారు. అధికారంలోనికి రావడం కోసం టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక రకాల హామీలిచ్చిందన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక వైసిపి బాటలోనే నడుస్తోందని విమర్శించారు. తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని ఎడల ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కరీం, తిప్పన్న, మధు, నూర్‌వలి, ఇర్ఫాన్, అయ్యన్న, రామాంజనేయులు, మునిస్వామి, మౌలాలి, కృష్ణ, ఎర్రమల, ప్రవీణ్, విశ్వనాథం, సుధాకర్, మద్దయ్య, రమేష్, వీరేష్, మద్దిలేటి, మాబాష పాల్గొన్నారు.

సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

ఆటోడ్రైవర్లకు నష్టం చేసే యాప్‌లను రద్దు చేయాలి

- 40 మంది ఆటో కార్మికులు సిఐటియులో చేరిక

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఆటో డ్రైవర్లకు నష్టదాయకమైన ఓలా, ఊబర్, రాపిడ్ ప్రైవేట్ యాప్‌లను రద్దు చేయాలని ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. ప్రభాకర్ అన్నారు. ఆదివారం కర్నూలు సిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఏరియా కు చెందిన ఆటో డ్రైవర్లు 40 మంది సిఐటియులో చేరి ఆటో స్టాండ్ ఏర్పాటు చేసుకుని ఆ స్టాండ్ జెండా ఆవిష్కరణ చేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్, న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి. రాధాకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్. హుస్సేన్ వలి హాజరయ్యారు. నూతనంగా ఏర్పాటుచేసిన ఆటో స్టాండ్ సిఐటియు జెండాను ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ ఆవిష్కరించారు. రాజా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ప్రభాకర్ మాట్లాడారు. ఆటో డ్రైవర్ల కోసం నిరంతరం పోరాడే సంఘం సిఐటియు అని ఆ సంఘంలోకి మీరు రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. సంఘంలో చేరిన వారందరినీ సిఐటియు కండువాలు వేసి ఆహ్వానించారు. ప్రభాకర్, న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ అధ్యక్షులు. ఎస్. హుస్సేన్ వలి మాట్లాడారు. ఆటో డ్రైవర్లను ప్రజలను కమిషన్ల పేరుతో దోపిడీలకు గురి చేస్తున్న ప్రైవేటు ఆన్‌లైన్ యాపులు ఓలా, ఉబర్, రాపిడ్ లను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో తక్కువ కమిషన్ అంటూ ఆశ చూపి విచ్చలవిడిగా డ్రైవర్లకు యాపులను అంటగట్టిన ప్రైవేట్ సంస్థలు వారిని బానిసలుగా చేసి ఇప్పుడు అధిక కమిషన్లు తీసుకుంటున్నారన్నారు. కేరళ ప్రభుత్వమే యాప్‌ను పెట్టి అతి తక్కువ కమిషన్‌తో ఆ ప్రభుత్వం నడుపుతుందని మన ప్రభుత్వం కూడా ఈ ప్రైవేట్ ఆన్లైన్ యాప్ పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే టూ వీలర్ పై ప్రయాణికులను చేరవేసే విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యలపై బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్ హాజరు కావాలని కోరారు.

అనంతరం అంబేద్కర్ నగర్ ఏరియా ఆటో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా రాముడు, అధ్యక్షులుగా నరేంద్ర గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆంథ్రియ్య, సుధాకర్,ఎ. శరత్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.రాజా, సహాయ కార్యదర్శిగా ఎ.బాబు, సామేలు, కోశాధికారిగా తిరుమల్ రావు మరో పదిమంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యూ సిటీ ఆటో యూనియన్ నగర నాయకులు మళ్లీ సురేష్, రాము పాల్గొన్నారు.

సిఐటియులో చేరిన ఆటో కార్మికులు

కలెక్టరేట్లో నేడు గ్రీవెన్స్ కార్యక్రమం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజా సమస్యలు పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం సోమవారం నాడు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమంలో బాధితులు నేరుగా వచ్చే సమస్యలను విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన

మిథున్‌రెడ్డి అరెస్టును ఖండించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి మంత్రాలయం

కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ పాలన అమలవుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆరోపించారు. నాటి ప్రభుత్వంలో లిక్కర్ స్కాం జరిగిందని ఎంపి అవినాష్ రెడ్డి ని అరెస్టు చేయడంపై ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నారా లోకేష్ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అక్రమ అరెస్టుఅని విమర్శించారు. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ అరెస్టుతో భయపెట్టాలని చూస్తున్నారని ,ఇలాంటి కవ్వింపు చర్యలు తగవని హితవు పలికారు. ప్రజల్లో జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి , వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎన్ని అక్రమ అరెస్టు లు చేసిన వైసిపి నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని కూటమి పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను పక్క దోవ పట్టించేందుకే ఇలాంటి అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. కూటమి పాలనలో ఉన్న వైఫల్యాలను ఎత్తి చూపేందుకే వైసిపి అధినేత బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ తో ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. వైసిపి శ్రేణులు అధైర్యపడొద్దని ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపికి విజయం సాధించడం ఖాయమని, జగన్ మోహన్ రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మాజీ సిఎంను ఏక వచనంతో మాట్లాడొద్దు

-ఎమ్మెల్యే బివి అభివృద్ధి చేసి చూపాలి- మాజీ ఎంపీ బుట్టా రేణుక

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని ఏక వచనం తో మాట్లాడటం మానుకొని ఎమ్మెల్యే బివి నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపాలని మాజీ ఎంపీ వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుట్టా రేణుక పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఆమె మాట్లాడుతూ ఎంపీగా,ఎమ్మెల్యేగా,ముఖ్యమంత్రిగా, చేసిన మాజీ ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడేటప్పుడు మనస్థాయి ఏమిటో తెలుసుకోవాలని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డిని ప్రశ్నించారు. ఒక ఉన్నత స్థాయి వ్యక్తిపై ఆరోపణలు మానుకొని అభివృద్ధి చేసి చూపించాలని, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వంలో నీటి స్టోరేజ్ కొరకు గోనెగండ్ల గాజులదిన్నె ప్రాజెక్ట్‌ను ఒక మీటర్ ఎత్తు పెంచి, సాగు తాగునీరుకి ఉపయోగపడేలా అభివృద్ధి దిశగా మా ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. మా ప్రభుత్వంలో తాగునీటి కోసం ఇంటింటి కొలాయి స్కీమును పూర్తి అయ్యే దిశగా తీసుకొచ్చామని, అలాంటి పనులు మీరు పూర్తిచేయాలన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని బాలికల పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్యలను బుట్టా ఫౌండేషన్ ద్వారా డ్రింకింగ్ వాటర్,బాత్ రూములు, మేము చేయిస్తామంటే, అడ్డుకొని మా ప్రభుత్వం ఉందిచేయిస్తామని మూడు నెలలు అవుతున్నా ఆ సమస్యలను తీర్చడం లేదన్నారు. ఆ సమస్యపై విద్యార్థులే ఈరోజు ప్రశ్నించే విధంగా మారిందని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించారు. ఒక ఎంపీ హోదాలో ఉన్న వ్యక్తి ఎక్కడ తప్పు చేశానో చూపించండని అడిగితే కూడా చూపించకుండా అక్రమంగా అరెస్ట్ చేయడం తగదన్నారు. అరెస్టులకు బయపడకుండా న్యాయవ్యవస్థ ద్వారా అన్ని పరిష్కారాలు చేసుకుంటామని బుట్టా రేణుక అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ,రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ , రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుట్టారేనుక

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవు

- ఆలూరు ఎమ్మెల్యే విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-దేవనకొండ

గత వైసిపి ప్రభుత్వం లో అక్రమాలకు పాల్పడిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రతి సారి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అవినీతి సొమ్ములను దోచుకున్న దొంగలను ఎసిబి అధికారులతో విచారించి దోషులుగా తేలిన వారిని విచారించి జైల్లో పెడుతున్నారన్నారు. ఇసుక దందా, అక్రమ మద్యం, గనుల దోపిడీ విచారిస్తే మీ నాయకులు ఎంత మంది బయట పడతారో మీకే తెలుస్తుందన్నారు. టిడిపి రాజకీయ కక్షలకు పోదని అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. పోలవరం,రాజధాని, హంద్రీ నివా కాలువలు వెడల్పు, గ్రామాలలో సిసి రోడ్లు, రైతులకు డ్రిప్, నేషనల్ హైవేలు, రైల్వే లైన్లు తదితర వాటి ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వ లేక విమర్శలు చేయడం తగదు అన్నారు. అసెంబ్లీకి వెళ్లి చేతనైతే ఆలూరు అభివృద్ధికి సహకరించాలని హితవు కోరారు.

ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన అవసరం

- నవోదయ విద్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరం

ప్రజాశక్తి ఎమ్మిగనూరు

ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి విజయ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలోని పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో జె ఎన్ వి కర్నూల్ ఆలుమినీ, వెల్ఫేర్ ట్రస్ట్ , బచ్చు జనకిరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం, హెచ్‌పివి వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,మంత్రాలయం టిడిపి నాయకులు, రామకృష్ణ , కడప సివిల్ జడ్జి ప్రవీణ్ కుమార్ , ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్, నాగరాజు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కె. మల్లయ్య , ప్రిన్సిపల్ ఇ. పద్మావతి మాట్లాడుతూ, ప్రజారోగ్యం పట్ల మనం తీసుకోవాల్సిన బాధ్యతలో భాగంగా, యువత , విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జె ఎన్ వి ఆలుమినీ ట్రస్ట్ సభ్యులకు, బచ్చు జనకిరామ్ ఫౌండేషన్, డాక్టర్ రవీంద్రబాబు , డాక్టర్ సాయివాణి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.200 మంది బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించారు. 100 మంది పైగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం అనంతరం, డీఎంఎఫ్‌టి నిధుల ద్వారా రూ. 30 లక్షల విలువైన అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులను ప్రారంభించారు.

మిథున్ రెడ్డి అరెస్ట్ కక్ష సాధింపు

- ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని ఆలూరు ఎమ్మెల్యే బూసిన విరుపాక్షి అన్నారు. చిప్పగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతున్న రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. మిథున్ రెడ్డి అరెస్టును లోకేష్ బుక్‌లో భాగంగా కక్ష పూర్వకంగా అరెస్ట్ చేశారన్నారు. మీరు ఎంత ప్రయత్నాలు చేసినా ప్రజల అభిమానాన్ని పొందలేరన్నారు. కూటమి ప్రభుత్వ నాయకులు వైసీపీ నాయకులను అనగా తొక్కాలని చూస్తే చూస్తూ ఊరుకోరన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్ఆర్సీపీనీ ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజల్లో జగనన్నకు ఉండే అభిమానాన్ని ఓర్వలేకనే అరెస్టులు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో తాగడానికి నీరు దొరకదు కానీ లిక్కర్ ఏరులై పారుతుందన్నారు.

నాగస్వామి నాయక్ కు రవీంద్రనాథ్ అవార్డు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగ స్వామి నాయక్ కురవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డు ఫర్ ఎడ్యుకేషనల్ లీడర్ షిప్ అవార్డుకు ఎంపికయ్యారు. నేషనల్ హూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గ్లోబల్ సంస్థ వారు విద్యా రంగంలో సమకాలీన మార్పులకు అనుగుణంగా సమ్మిళిత దృక్పథం తో వినూత్నమైన పద్ధతులను రూపకల్పన చేయడంలో విశేషమైన సేవలందించి నందుకు గాను ఈ అవార్డును అందజేస్తూ ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. ప్రిన్సిపల్ కు కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

మహిళా కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ప్రభుత్వ విద్యా సంస్థల దగ్గర మహిళా కానిస్టేబుల్‌లను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా బాలికల కన్వీనర్ కె. సంయుక్త ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మిగనూరులో జులై 26, 27న జరిగే జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ప్లీనరీ సమావేశాల కరపత్రాలను ఆమె ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా సంస్థల్లో అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రభుత్వ విద్యా సంస్థల దగ్గర అమ్మాయిలకు రక్షణగా మహిళా కానిస్టేబుల్‌ను నియమించాలని కోరారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థినీలకు అధికంగా పౌష్టిక ఆహారం అందించాలని, సానిటరీ ప్యాడ్లు ఇవ్వాలన్నారు. విద్యార్థినీలకు ఎస్ఎఫ్ఐ నిరంతరం అండగా ఉంటూ ఉన్నత చదువుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. ఎమ్మిగనూరులో జరిగే ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ప్లీనరీ సమావేశాల్లో పాల్గొని పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు.

జన సంద్రంగా మారిన మంత్రాలయం

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో జన సంద్రంగా మారింది. ఆదివారం స్వామి వారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకొని నైవేద్య సమర్పణలో మంగళ హారతులు ఇచ్చారు.

అపుస్మా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆదోని

ఆదోని నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఆదివారం పట్టణంలోని నేషనల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గోపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి అపుస్మా వ్యవస్థాపకుడు కట్టమంచి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు వాసుదేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ హాజరయ్యారు. సభ నుద్దేశించి వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం గల ఏకైక యూనియన్ అపుస్మా అని కొనియాడారు. విద్యాశాఖలో పలు సంస్కరణలు మార్పునకుపోరాటాలు చేసి సత్ఫలితాలు సాదించిన సంస్థ అని కొనియాడారు.వ్యక్తి కంటే యూనియన్ గొప్పదని, అందరూ కలసికట్టుగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం ఎన్నికల అధికారిగా జిల్లా మెంబర్ మహానందయ్య వ్యవహరించి ఆదోని నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు గా గోపాల్ రెడ్డి, అధ్యక్ష,కార్యదర్శులుగా నాగేంద్ర, కష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శిగా దశరథ రాముడు పేర్లను ప్రకటించారు. ఎన్నికైన సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అపస్మా ఆదోని డివిజన్ అధ్యక్షుడు ఖాసిం,కౌతాళం అధ్యక్షుడు దూద్ భాష, ఇంతియాజ్, కరస్పాండెంట్లు సుధాకర్ రెడ్డి,కేశవ నారాయణ రెడ్డి,చిన్నప రెడ్డి,రమేష్ బాబు, వరప్రసాద్, ఉసేనప్ప,అఫ్జల్ రెహమాన్, పాండు, తిప్పయ్య, నాగరాజ్, వెంకటేష్, వీరేష్,జనార్ధన్, రాజశేఖర్ వున్నారు.

నూతన నాయకత్వాన్ని సన్మానిస్తున్న అపుస్మానాయకులు

అనస్థీషియాకు అధిక ప్రాధాన్యత

జిజిహెచ్‌లో అనస్థీషియా, ఆపరేషన్ టెక్నాలజీస్ట్స్ డే

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జాతీయ అనస్తీషియా , ఆపరేషన్ థియేటర్ టెక్నాలజిస్ట్స్ డే సందర్భంగా ఆదివారం అనిస్థీసియా హెచ్ఒడి, ప్రొఫెసర్ డాక్టర్ విశాల, ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ డివి రామ శివ నాయక్ , వైద్యులు సిబ్బంది కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ విశాల మాట్లాడుతూ ప్రతిఏడాది జులై 20న జాతీయ అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్ టెక్నాలజిస్ట్స్ డే జరుపుకుంటామని అన్నారు. వారు అన్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అత్యవసర వైద్య సేవలలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వెంటిలేటర్స్ పై ఉన్న రోగులకు ఎండోట్రాకియల్ ట్యూబ్ ద్వారా శ్వాస అందించడంలో, ట్యూబ్ బ్లాకింగ్ నివారణలో, ప్రతి రెండు గంటలకు రోగుల పొజిషన్ మార్చడంలో, రైల్స్ ట్యూబ్ ఫీడింగ్, చెస్ట్ ఫిజియోథెరపీ, ఐవి. ఇంజెక్షన్లు వంటి అంశాలలో వారు శ్రమతో కూడిన సేవలు అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా సెంట్రల్ లైన్ ఇన్ఫెక్షన్ల నివారణలో వారికి ఉన్న అవగాహన, శ్రద్ధ ప్రశంసనీయమైనదన్నారు. వీరి నిరంతర సేవల వల్ల రోగులు త్వరితంగా కోలుకోవడంలో, ఇన్ఫెక్షన్లను నివారించడంలో, ప్రాణాలను రక్షించడంలో విశేష సహకారం అందుతోందన్నారు.

అనస్థీషియా టెక్నాలజిస్టులు పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసేందుకు ప్రయత్నించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు లెటర్ పంపుతానని అన్నారు. డాక్టర్ డివిరామశివ నాయక్ మాట్లాడుతూ అనస్తిషియా టెక్నాలజిస్టులు ఐసియు, ఎమర్జెన్సీ విభాగాలలో అత్యంత కీలకంగా పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇంకా మంచి సేవలతో రోగులకు మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వారి పోస్టులను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సారయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్.దినేష్ అనస్తీషియా టెక్నాలజిస్టు ఉద్యోగులు విజయ్, కుమారి, రేణుక, రాధా, సుధాకర్ బిఎస్‌సి, డిప్లొమా అనస్తీషియా టెక్నాలజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని టిడిపిలో తెగని పంచాయతీ

-నాయకులు మధ్య ఎడ మొహం పెడ మొహం
-తల పట్టుకుంటున్న అబ్జర్వర్
జోక్యం చేసుకున్న అధిష్టానం

ప్రజాశక్తి-ఆదోని

పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి మీటింగులో పాల్గొన్న నాయకులు మీనాక్షినాయుడు, సూరం భాస్కర్‌రెడ్డి (ఫైల్)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచింది. ప్రాతినిధ్యం వహించే ప్రాంతాలను అభివృద్ధి చేయించుకోవాలని వేరే ప్రాంతాల నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకుని అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఆదోనిలో మాత్రం నాయకులు మధ్య సఖ్యత కరువు కావడంతో ప్రజా సమస్యలు అడిగే వారే కరవ-య్యారు.మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యకలాపాలు సాగుతున్నాయి. ఆయన నాయకత్వాన్ని టిడిపి సీనియర్ నాయకుడు సూరం భాస్కర్ రెడ్డి, గుడిసె ఆది కృష్ణమ్మ ముందు నుంచి విభేదిస్తూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచినప్పటికీ ఆదోని నాయకుల మధ్య విభేదాలను సర్ది చెప్పకుండా టిడిపి అధిష్టానం చోద్యం చూస్తుంది. ఇక్కడ వారం రోజులుగా నాయకుల మధ్య చోటు చేసుకున్న పరిస్థితులపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలిసింది. పూర్తి బాధ్యతలు ఎవరికో ఒకరికి అప్పజెప్పాలని అందుకు నాయకులకు పిలుపు వచ్చినట్లు తెలిసింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుకు బుధవారం అమరావతికి రావాలని ఆదేశాలు రాగా చర్చలకు వెళ్లారని తెలిసింది. తదుపరి మారుతీ నాయుడు, సీనియర్ లీడర్ సూరం భాస్కర్ రెడ్డిని పిలిచి చర్చించి సమస్య పరిష్కారం చేస్తారని కూడా నాయకులు చెబుతున్నారు. నాయకుల మధ్య నెలకొన్న పేచి వల్ల అనుచర గణం నష్టపోతున్నారు

మూన్నాళ్ళ ముచ్చటే: సూపర్ పాలనకు తొలి అడుగు కార్యక్రమం టిడిపి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈనెల 1 నుండి ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం నుండి అందిన ప్రయోజనం గురించి వివరిస్తూ వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు సారధ్యంలో దిబ్బనకల్లు గ్రామంలో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అందరూ ఐక్యంగా ఉన్నామని టిడిపిలో విభేదాలు లేవని తామంతా కుటుంబ సభ్యులమంటూ ఆర్‌టిసి కాలనీలో జరిగిన సమావేశంలో అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ప్రకటించారు. ప్రకటన వెలువడిన నాటి నుండి సూరం భాస్కర్ రెడ్డి వర్గం కార్యక్రమంలో పాల్గొనకుండా దూరం పాటిస్తున్నారు. కలయిక మునాళ్ల ముచ్చటే గా మారిందని కార్యకర్తలు చెబుతున్నారు.

ఎడ మొహం పెడ మొహం: ఐదు రోజులు మాత్రమే కలిసి పర్యటించిన నాయకులు అంతలోనే ఎడమొహం పెడమొహంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డీలర్లు, బుక్ కీపర్లు స్కూళ్లలో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వహణ ఫీల్డ్ అసిస్టెంట్లు వంటి పోస్టులలో సమన్యాయం జరగలేదని సీనియర్ నాయకుడు సూరం భాస్కర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మీనాక్షి నాయుడు వర్గం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ తమ వాళ్లను తక్కువ చేస్తున్నారని అలాంటప్పుడు కార్యక్రమంలో ఎలా పాల్గొనేది అంటూ అసహనం వ్యక్తం చేసినట్లు ఆ వర్గం నాయకులు చెబుతున్నారు. అందరికీ సమ న్యాయం చేస్తామని అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి చెబుతున్నా కార్యరూపం దాల్చడం లేదని పేర్కొంటున్నారు.

తెగనిపంచాయతీ :పార్టీ కార్యక్రమాలకు అందరూ హాజరుకావాలని అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి నాయకులను కోరిన మారని పరిస్థితి కార్యక్రమం ప్రారంభంలో అందరూ కలిసినట్ల కనపడిన తమ పని తమదే అంటూ వేరువేరుగా సు పరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదోని పట్టణంలో గత మూడు రోజులుగా సీనియర్ నాయకుడు మధిర సూరం భాస్కర్ రెడ్డి వార్డులో తిరుగుతూ పరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇదేమి పట్టని విధంగా మీనాక్షి నాయుడు వర్గం కూడా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తూనే ఉన్నారు.

నాయుడు వర్గానికే పెద్ద పీట: వంట ఏజెన్సీలు డీలర్లు ఇతర ప్రయోజనాలలో కార్యకర్తలకు నాయుడు వర్గానికి పెద్ద పీట వేసినట్లు చర్చ నడుస్తుంది. తమ వర్గానికి న్యాయం జరగడం లేదని మీనాక్షి నాయుడు వర్గం మాత్రమే లబ్ధి పొందుతున్నారని అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి తో సూరం భాస్కర్ రెడ్డి,గుడిసె ఆది కృష్ణమ్మ ,ఉమ్మి సలీం లు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన చర్చల్లో ప్రస్తావించినట్లు తెలిసింది. ఆదోని నియోజకవర్గం లో సింగిల్ విండో చైర్మన్ కార్యవర్గం ఎంపికలు కూడా మాట కూడా తెలపలేదని అబ్జర్వర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిసింది. పెద్ద హరివాణం ఆదిశేషిరెడ్డి, పెద్ద తుంబలం అన్వర్ బాష, మదిరే సింగిల్ విండోలకు దామోదరం చౌదరి చైర్మన్ లుగా కరారైనట్లు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

వీరందరూ మీనాక్షి నాయుడుకి వర్గం అని చర్చల్లో తెలిపినట్లు తెలిపారు. అందరి సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సమ న్యాయం జరిగేలా చూస్తామని అబ్జర్వర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒకే తాటిపై నాయకులు ఎప్పుడు వస్తారన్నది కార్యకర్తల్లో సందేహంగా మారిన పరిస్థితి.

కరివేములలో ముమ్మరంగా వరి నాట్లు

ప్రజాశక్తి- దేవనకొండ

మండల పరిధిలోని కరివేముల ఆయకట్టు చెరువు కింద 300 ఎకరాల విస్తీర్ణంలో ఆదివారం ముమ్మరంగా గ్రామస్తులు వరి నాట్లు వేశారు. చెరువులో గత ఏడాది హంద్రీనీవా కాలువ ద్వారా మిగిలిన నీరు, ఈ ఏడాది కురిసిన వర్షాలకు వచ్చిన వరద నీటితో పుష్కలంగా నీరు ఉండడంతో రైతులు వరి పంట సాగుకు సిద్ధమయ్యారు. కర్నూలు సోనమసూరి బిపిటి 5204 అనే రకానికి చెందిన వరి పంటను రైతులు సాగుకు పూనుకున్నారు. వరి నాట్లతో గ్రామ రైతులు బిజీ బిజీ అయ్యారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి

డి.ఎస్.పి పోలీసులతో సమీక్ష...

ప్రజాశక్తి పత్తికొండ

పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రించి, నేర గాళ్లను పట్టుకోవాలని పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య పేర్కొన్నారు. ఆదివారం పత్తికొండ సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ ల సిఐ, ఎస్ఐలతో క్రైమ్ పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పతికొండ డిఎస్‌పి వెంకటరామయ్య మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌లో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ కేసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో చాలా మర్యాదగా వ్యవహరించాలన్నారు. మిస్సింగ్, ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. సారా ,గంజాయి, రవాణా విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి దాడులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ అర్బన్ సిఐ జయన్న , సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.406/2024 ఇన్ ఓ.యస్.నెం.1060/2024

మేకల సాయికుమార్. ...వాది

-ఎదురి-

శ్రీపతి పండితచార్యుల పద్మజ. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

శ్రీపతి పండితచార్యుల పద్మజ
భర్త శ్రీపతి పండితచార్యుల శ్రీకాంత్,
వయస్సు 69 సం.వ్యాపారం,
ఇంటి.నెం.45/24-కె-25-ఇ1,
శ్రీకృష్ణకాలనీ, అశోక్‌నగర్, కర్నూలు సిటి.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.1,95,400/- ముందు వడ్డీ , కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 04-8-2025 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 04-8-2025

యం.ఆర్.క్రిష్ణ,
యస్.పావన్న,
వాది పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.406/2024 ఇన్ ఓ.యస్.నెం.1060/2024

మేకల సాయికుమార్. ...అర్జీదారు /వాది

-ఎదురి-

శ్రీపతి పండితచార్యుల పద్మజ. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు/ప్రతివాదికి నోటీసులు

శ్రీపతి పండితచార్యుల పద్మజ
భర్త శ్రీపతి పండితచార్యుల శ్రీకాంత్,
వయస్సు 69 సం.వ్యాపారం,
ఇంటి.నెం.45/24-కె-25-ఇ1,
శ్రీకృష్ణకాలనీ, అశోక్‌నగర్, కర్నూలు సిటి.

పై నెంబరు దావాలో అర్జీదారు/వాది, ప్రతివాది నుండి దావా మొత్తం వగైరాలు రాగోరి దావా దాఖలు చేస్తూ దావా బాకీకి పూచిగా షెడ్యూలు ఆస్తిని హోల్ జప్తి అటాచ్‌నెంట్ బిఫోర్ జడ్జిమెంటు కోరి అర్జీదాఖలు చేసినాడు. ఇందులో రెంస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 04-8-2025 తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: The house Plot property bearing No.103 Situated in SY No.104/3A1 of Stantanpuram,Mamidalapadu village,Kurnool Urban mandal and District which is within the Sub-Registration Office of Kurnool and Registration District of Kurnool is as follows :
East : Plot No.104
West : Plot No.102
North : Plot No.100 and
South : Plot No.25 feet vide road.
Measurements : East - West : 40 feet.
North-South : 55 feet.
Total extent :2200sq.feet or 244.44 sq.yards.
Market Value :Rs.24-44,400/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 04-8-2025

యం.ఆర్.క్రిష్ణ,
యస్.పావన్న,
అర్జీదారు పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 3/2024

కొణిజేటి వెకంట రమణ మరియు ఇతరులు
....వాదులు

వర్సెస్

మట్టుపల్లి కోటమ్మ మరియు ఇతరులు..ప్రతివాదులు
టు,
పానుగంటి ఆది లక్ష్మిదేవి,
భర్త: వెంకట రమణ, హిందూ, గృహిణి,
నివాసం: శ్రీరాంనగర్, సి క్యాంపు, కర్నూలు సిటీ,
కర్నూలు జిల్లా.

మీ పైన మరి కొంత మందిపైన పై నెంబరు దావాలోని వాదులు దావా దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు కోర్టు వారి ద్వారా దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేసి ఉన్నారు. కావున ఘనమైన కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసినారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా 04-08-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించ బడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 04-08-2025

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి
అడ్వకేట్, మార్కాపురం.

బాలికలకు కరాటే సాధన తప్పనిసరి

సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేంతవరకు విద్యాసంస్థల్లో బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణను తప్పనిసరి చేయాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు సంకల్‌బాగ్‌లోని చిన్మయ విద్య మిషన్‌లో కరాటే మాస్టర్ ఆరిఫ్ ఆధ్వర్యంలో కోయంబత్తూరు వెళ్లి అక్కడి సెమినార్‌లో సర్టిఫికెట్లు సాధించిన క్రీడాకారులకు ఆయన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాలికలు ,మహిళలకు ఆత్మ రక్షణ తప్పనిసరి అని చెప్పారు. ఇందుకోసం కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడం వల్ల వారికి అది రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజంలో ప్రస్తుతం డ్రగ్స్ వినియోగం అధికం కావడం వల్ల ప్రతిరోజు మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని, వీటిని ప్రసార సాధనాలు, సామాజిక మాధ్యమాలలో చూసినప్పుడు ఆందోళన కలుగుతుందన్నారు. చాక్లెట్ల రూపంలో గంజాయి వినియోగం అధికమవుతుందని, మనిషిని మనిషిని నాశనం చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు .అందుకే విద్యార్థి దశ నుండే పాఠశాలల్లో విద్యార్థులు చెడు అలవాట్లకు గురి కాకుండా ,పెద్దలపట్ల గౌరవంతో ఉండేలా, క్రమశిక్షణ, అంకితభావంతో మెలిగేలా, సామాజిక బాధ్యతను పెంపొందించేలా, పరస్పరం సహకారం అందించుకునేలా నైతిక విలువలతో కూడిన విద్యను బోధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మొక్కయి వంగనిది మానయి వంగదని, ఈ సామెతలు గుర్తుంచుకొని భావి భారత పౌరులు అయిన విద్యార్థులకు క్రమశిక్షణ గల పౌరులుగా ఎదిగేందుకు విద్యార్థి దశ నుంచే పునాది వేయాలని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల వారిలో ఏకాగ్రత , దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. సుదీర్ఘంగా శ్వాస తీసుకోవడం వల్ల

సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

కార్బన్డయాక్సైడ్ బయటికి వెళ్లి శరీరం అంతా ఆక్సిజన్ నిండి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. .విద్యార్థులు మంచి అలవాట్లతో ఉండాలని, వీధిలో దొరికే ఆహార పదార్థాలను తినకుండా, ఫాస్ట్ ఫుడ్ ,జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. వాటిని తినడం వల్ల జీవనశైలికి సంబంధమైన బిపి ,షుగర్, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు చిన్న వయసులోనే తలెత్తే అవకాశం ఉందన్నారు. కలుషితమైన నీరు తాగకుండా ఉండాలని, కలుషిత నీరు తాగితే టైఫాయిడ్ గ్యాస్ట్రోఎంటరైటిస్, హెపటైటిస్ వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. ఏ దేశ భవిష్యత్తు అయినా ఆదేశ తరగతి గదుల్లోనే తయారవుతుందని, అందుకే విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కృషి జరగాలని డాక్టర్ శంకర్‌శర్మ తెలిపారు.

హామీలను నెరవేర్చిన చంద్రబాబు

ప్రజాశక్తి ఆదోని

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తూ మాట నిలుపుకున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు తెలిపారు. ఆదివారం హనుమాన్ నగర్‌లో ఆవార్డు నాయకులు రంగన్న, గిడ్డి శంకర్ ఆధ్వర్యంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. అబ్జర్వర్ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, ఎల్ ఎల్ సి డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బసాపురం రామస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ, సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ,సలీం, తిమ్మప్ప హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలు రూపొందించిన కరపత్రాలను ఇల్లిల్లూ తిరిగి పంపిణీ చేసి సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ గా వార్డు కౌన్సిలర్ లోకేశ్వరి ప్రాతినిథ్యం వహిస్తున్న కాలనీలో తాగునీరు సక్రమంగా రావడం లేదని మహిళలు వాపోయారు. రంగు మారిన నీళ్లు వస్తున్నాయని వాసన వుంటుందని తాగడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. కొత్తగా పింఛన్లు ఎప్పుడు ఇస్తారని మరికొందరు అడిగారు. త్వరలోనే పింఛన్లు వస్తాయని నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. పట్టణం అభివృద్ధి జరగాలంటే కౌన్సిల్ ఎన్నికలో కూటమి అభ్యర్థులు మెజార్టీ స్థాయిలో కౌన్సిలర్లు గా గెలిచి చైర్మన్ ను కైవసం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందన్నారు.

నాయకులను సన్మానిస్తున్న స్థానిక నాయకులు

కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, నాయుడు, నీలకంటప్ప, రంగన్న హుసేని, నాగరాజు అంజి, వెంకటేష్ చౌదరి,ఇస్వి కష్ణ ,రాజరత్నం,విరేశ్ వున్నారు. అదేవిధంగా ఆదోని మండలం జి హోసల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్ర, నాగరాజు, షేక్షావలి, శ్రీనా రాముడు తదితరులు ఉన్నారు.

వైసిపి వారిని వేధిస్తే ప్రతిఘటిస్తాం

వైసిపి సీనియర్ నాయకులు వై. సీతారామిరెడ్డి

ప్రజాశక్తి-మంత్రాలయం

వైసిపి నాయకులను కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధిస్తే అందరం కలిసి ప్రతిఘటించి టిడిపి ధౌర్జన్యాన్ని ప్రజలకు తెలియజేద్దామని వైసిపి సీనియర్ నాయకులు పెద్దాయన, టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి,వైసిపి శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఆదివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్, ఇంచార్జీ భీమారెడ్డి, విశ్వనాథ రెడ్డి ల ఆధ్వర్యంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు గ్రామ సర్పంచి తెల్లబండ్ల భీమయ్య అధ్యక్షతన పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు 119 హామీలు ఇచ్చినప్పటికీ కేవలం సూపర్ సిక్స్ పథకాలపై దృష్టి సారించి తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. నిబంధనల పేరుతో పెన్షన్ లబ్ధిదారులను తొలగించి ఉన్న పెన్షన్ దారులకు పెంచారని, మూడు సిలిండర్లలో కేవలం ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారని తల్లికి వందనం పథకం అమలులో ఇంకా చాలా మంది పిల్లల తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని తెలిపారు. ఇలాంటి వాటిని గ్రామాల్లో తిరిగి ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు తెలిపి బాబు మోసాన్ని వివరించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి బలం తెలిసే విధంగా కషి చేసినప్పుడే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఐదోసారి మా సోదరులు వై. బాలనాగిరెడ్డి గెలిచి మంత్రి అయితే నియోజక వర్గ అభివృద్ధి సులువు అవుతుందని సూచించారు. టిడిపి ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను వైసిపి రైతులకు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని మాధవరంకు చెందిన భీంరెడ్డి చేసిన ఆవేధన పై స్పందించిన సీతారామిరెడ్డి జరుగుతున్న కక్ష సాధింపు చర్యల పై ధర్నాలు నిరసనలు చేయడానికైనా వెనుకాడమన్నారు. ప్రజలు కార్యకర్తలే మా దేవుళ్ళని రాంపురం రెడ్డి సోదరుల కుటుంబం వారికే అంకితమని మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని మీకు అండగా మేమున్నామని ధైర్యం చెప్పారు. అంతకు ముందు వివిధ గ్రామాల వైసిపి శ్రేణులు శాలువలతో గజ మాలలు సాధారణ మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలుదేవకుంట సొసైటీ మాజీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది గురురాజ రావు, నాయకులు లక్ష్మిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రోగప్పవడ్డే ,నారాయణ, వీరయ్య శెట్టి ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు ఎంపిటిసిలు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాష్యం స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

న్యాయవాది అడ్డాకుల తిమ్మప్ప

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

విద్యా హక్కు చట్టం(ఆర్టిఇ) కింద ఎంపిక అయిన విద్యార్థులకు స్కూల్ తెరిచి రెండు నెలల గడిచినా పుస్తకాలు ఇవ్వకుండా వేధిస్తున్న భాష్యం స్కూల్ ప్రిన్సిపల్, హెడ్మాస్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని న్యాయవాది, సామాజిక ఉద్యమ కార్యకర్త అడ్డాకుల తిమ్మప్ప డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత విద్యకు ఎన్నికైన విద్యార్థులను చేర్చుకోవడంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్, హెడ్మాస్టర్ పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.

వైద్య పరీక్షలశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి ఆదోని

ఆదోని పట్టణంలో ఆదివారం నిర్వహించిన రక్తనాళాల, కంటి పరీక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకుడు కాకుబళ్ నగేష్ తెలిపారు. శిబిరంలో దాదాపు 358 రోగులు హాజరై పై తెలిపిన వైద్య విభాగాలలో ఉచిత పరీక్షలు చేయించుకొని నిపుణులైన డాక్టర్లతో రోగనివృత్తికి సలహాలు తీసుకొని కృతార్థులు అయినారని ఆదోని అవోపా అండ్ వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. అర్హులైన వారికి, డాక్టర్ సలహా మేరకు రూ 4500 విలువైన కలర్ డాప్లర్ టెస్టులు, 2డి ఎకో టెస్ట్, రక్తనాళాల పరీక్షలు, ఎకో పరీక్షలు చేశారన్నారు 76 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిమిత్తమై శాంతిరాం హాస్పిటల్ నంద్యాలకు పంపుతామన్నారు. ఈ శిబిరానికి రాచోటి సుధాకర్ , ,ఏషియన్ వ్యాస్కూలర్ ఆస్పత్రికి చెందిన వ్యాస్కలర్ వైద్య నిపుణులు డాక్టర్ అనిల్, డాక్టర్ సాయితేజ , శాంతిరాం ఆస్పత్రి నంద్యాలకు చెందిన డాక్టర్ సురేష్ మొదలగు ఐదుగురు వైద్య బృందం హాజరయ్యారు. అవోప అండ్ వామ్ నాయకులు డైమండ్ రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, మెంబర్లు రత్నయ్య, రాధాకృష్ణ,రవికుమార్, శ్రీధర్ అంజి, శ్రీనివాసులు, విజయ్ కుమార్ అవోపా వ్యామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారి మమతా శ్రీ, నాయకంటి శ్రీదేవి, సభ్యులు , మైత్రేయి మణి సంతోషి, ప్రసన్న వున్నారు.

దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం

పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్ కుమార్

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

గ్రామాలలో దశాబ్దాల పాటు పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించడమే టిడిపి లక్ష్యమని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. ఆదివారం. క్రిష్ణగిరి మండలం కోయిలకొండ గ్రామంలో జరిగిన సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. కెఇ.నందీశ్ బాబు, పత్తికొండ మార్కెట్ యార్డు చైర్మన్ ఆలంకొండ షేక్‌నబీ సాహెబ్, టిడిపి మండల అధ్యక్షుడు మర్రి శ్రీరాములు మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షుడు రఫీ, గ్రామా సర్పంచి లక్ష్మీ ఈశ్వరయ్య శంకర్ గౌడ్ టిడిపి నాయకులు వారి ఆధ్వర్యంలో కెఇ.శ్యామ్ కుమార్ మాట్లాడారు.

కర్నూలు కళాకారులకు ఘనసన్మానం

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

అభినయ ఆర్ట్స్ తిరుపతి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో శనివారం నుంచి రాష్ట్రస్థాయి పద్య నాటక సాంఘిక నాటిక నత్య పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం టీజీవి కళాక్షేత్రం కర్నూలు వారి జగదేకసుందరి సామపద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈనాటకాన్ని ప్రముఖ నవలాకారుడు ఎస్‌డివి అజీజ్ రాశారు. పద్య రచన దర్శకత్వం వహించిన పత్తి ఓబులయ్యను ఇందులో నటించిన బాల వెంకటేశ్వర్లు, సంగా ఆంజనేయులు, వాల్మీకి రాముడు, జీవి శ్రీనివాసరెడ్డి, రాజారత్నంతో పాటు స్వరాభి ప్రభావతి, హసీనా నటించగా వారిని ఘనంగా సత్కరించారు. ఒక వేశ్య ఇతివత్తాన్ని తీసుకొని ఈ నాటకం వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నిర్వాహకులు బి.యన్.రెడ్డి కళాకారులందరినీ నగదు నాటిక శాలువాతో సత్కరించారు.